ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

6-1 1963 ఆదివారం

పారిశ్రామిక శాంతి-అధికోత్పత్తి

క్రమ్యూనిస్టు చైనా మన దేశంపై సాగించిన దండయాత్రి ఫలితంగా, మన దేశ కార్మికులనైనా, పారిశ్రామికులనైనా గురుతరమూ నూతనమూ అయిన బాధ్యతలు పడ్డాయి. యుద్ధ విషఫలితాలలో ముఖ్యమైనవి అధిక ధరలూ, ఉత్పత్తి కుంటుపడుటా, వీటి మూలంగా ప్రజలలో నిరాశ, నిస్పృహ ప్రజలకవి ఈయుద్ధం దీర్ఘకాలి అయినదీ ప్రమాద భరితమూ అయినదీ అంటేగాక ఇది ఒక్క జయటి పోరాటమే కాదు. చైనా కమ్యూనిస్టులకు పంచమాంగ దళమైన భారత కమ్యూనిస్టులతో ఆంతరంగిక పోరాటాన్ని కూడ మన దేశం ఎదుర్కొనాలి. అధిక ధరలూ, ఉత్పత్తి తగ్గుదల, ప్రజలలో అసంతృప్తి మన కమ్యూనిస్టులకు చేయూత నిచ్చి మన జాతీయ రక్షణ కృషిని, తప్పుదారి పట్టించుటకు ఉపకరిస్తాయి. అందుచేత జాతీయ వాదులైన పారిశ్రామికులూ, కార్మికులూ, దేశానికి ఇట్టి దురవస్థ సంభవించకుండా కృషి చేయాలి. అధికోత్పత్తి, పారిశ్రామిక శాంతి, యీ రెంటినీ సాధించి జాతీయ రక్షణ కృషిలో తమ కృషిని ముందుంచి మాతృదేశ ప్రాదేశిక సార్వభౌమత్వాన్నీ, స్వాతంత్ర్యాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ రక్షించుకొనవలెను.

నవంబరు 3 తీర్మానం

63, అక్టోబరు 20 తేదీన మన దేశంపై కమ్యూనిస్టు చైనా భారీ యెత్తున దండయాత్రను ప్రారంభించగానే మన దేశ కార్మిక లోకం కన్ను తెరచి జాగరితం అయింది. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా పారిశ్రామిక శాంతిని యుద్ధకాలంలో పరిరక్షించుటకు కార్మికుల యజమానుల శిఖరాగ్ర సమావేశాన్ని నవంబరు 3 వ తేదీన ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో భారత జాతీయ ట్రేడు యూనియన్ కాంగ్రెసు, హిందు మజ్దూర్ సభ భారతట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, అఖిల భారత వృత్తిదారుల సమాఖ్య, అఖిలభారత పారిశ్రామికుల సమాఖ్య పాల్గొన్నవి యజమానులు సమావేశం ప్రారంభంలో కమ్యూనిస్టు సంస్థ అయిన భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుతో సంప్రతించుటకు నిరాకరించారు. సమావేశంలో జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హిందు మజ్దూర్ సభ యజమానుల సంఘాలు మాత్రమే చర్చలు జరిపి తీర్మానాన్ని తయారుచేసి ఆమోదించారు. ఆ తీర్మానాన్ని సమావేశానంతరం కమ్యూనిస్టు చేరిన యూనియన్ కాంగ్రెసు ప్రతినిధులు ఆమోదిస్తూ శ్రీ నందా గారివద్ద అంగీకరించారు. కమ్యూనిస్టు కార్మిక సంఘంలో ఎట్టి సంప్రదింపులకూ యజమానుల సంఘాలూ, ఇతర కార్మిక సంస్థలూ అంగీకరించలేదు. అయితే కమ్యూనిస్టులకు వేరొక దారి తొక్కుటకు వీలువడక జాతీయ ట్రేడు యూనియన్ కాంగ్రెసు తీర్మానాన్నే ఆమోదించారు. ఈ తీర్మానంలో ముఖ్యంగా పారిశ్రామిక శాంతి. ఉత్పత్తి పెంపుదల, ధరల నిలకడ, మిగులు ఆదాయాలను గూర్చి ప్రస్తావించారు,

పారిశ్రామిక శాంతి

ఈ దిగువ పరిస్థితులలో పారిశ్రామిక శాంతిని కార్మికులూ, యజమానులూ కాపాడాలి.

1. ఎట్టి పరిస్థితులలోనూ ఉత్పత్తికి సరళరాకు ఆటంకములు లేదా తగ్గుదల కలిగించే పనులను చేయరాదు.

2. జాతీయ రక్షణ దృష్ట్యా కార్మికులూ, యజమానులూ విశేషమైన త్యాగాలకు సిద్ధపడి, తమ తమ ఆర్థిక లాభార్జనలలో వీలైనంత త్యాగాన్నీ సంతృప్తినీ ప్రకటించి ఏ ఒకరినీ మరొకరు ఒత్తిడిలో పెట్టే పనులను చేయరాదు

3. తమ తమ వివాదాల పరిష్కారానికి బహుళంగా సచ్ఛంద మధ్యవర్తి పరిష్కారాన్ని అంగీకరించాలి. ఒకవేళ నిర్బంధ మధ్యవర్తి పరిష్కారమే శరణ్యమైనచో తదవసరమైన చర్యలను అతి త్వరలో పూర్తి చేసి తీర్పును సత్వరమే సాధించాలి.

4. పారిశ్రామిక వివాదాల చట్టంలో విధులీకరించిన మొదటి షెడ్యూలు పరిశ్రమలనూ, పెట్రోలియం దాని ఉత్పాదకాలనూ రసాయనిక పరిశ్రమనూ సర్వజనావసర పరిశ్రమలుగా ప్రకటించుట కంగీకరించడమైనది

5. పనివారిని తొలగించుట డిస్చార్జి చేయుట, పిట్టి మైజేషన్, రిట్రెంచుమెంటు మొదలగు ఏకకార్మిక వివాదాలలో సంప్రదింపుల ద్వారా వివాదపరిష్కారం విఫలమైనప్పుడు స్వచ్ఛంద మధ్యవర్తి పరిష్కారంద్వారా పరిష్కరించు అంగీకరించడమైనది; ఈ కృషిలో ఉభయ పార్టీల అంగీకారంపై కన్సీలియేషను అధికారులే మధ్యవర్తులుగా వ్యవహరించవచ్చును సాధ్యమైనంత వరకూ డిస్మిసల్సు, డిస్చార్జీలను చేయకుండుటకు అంగీకరించడమైనది.

6. కేంద్రంలోనూ, రాష్ట్రంలో ఉన్న కార్మిక వివాద పరిష్కార యంత్రాంగాన్ని పటిష్ఠంచేసి సామరస్య పూర్వకమైన యజమాని కార్మిక సంబంధాలను నెలకొల్పుటకు ప్రభుత్వం చర్యలు తీసికొంటుంది.

అధికోత్పత్తి

జాతీయోపద్రవ కాలంలో ఉత్పత్తి కుంటుపడకుండా అధికోత్పత్తిని సాధించుటకి కింది కార్య క్రమమును రూపొందించారు:—

1. అనుయోగంగా ఉన్న యంత్రాలనూ, సామాగ్రిని, కార్మికులను పూర్తి వినియోగానికి తెచ్చుటకు యజమానులు సర్వచర్యలూ తీసికొనాలి ఇందుకు కార్మికులు పూర్తిగా సహకరించాలి. యజమానులు పరిశ్రమల నిర్వహణలో రద్దూనూ, దుబారాలూ తగ్గించి, సంపూర్ణ వినియోగమూ ల్యాన్ని వినియోగపర్చి, ఆర్థికంగా పొదుపును సాధించాలి.

2. అధికోత్పత్తి పిలుపునిచ్చి ఎక్కువ పనిగంటలూ, ఆదనంగా షిఫ్టులూ, అదిహాలాలలో సెలవులలో పనిని కార్మికుల అంగీకారంతో పనిచేయాలి. ఈ కృషిలో కార్మికులతోసహా అందరూ జేజరతుగా సహకరించాలి ఈ అధికోత్పత్తి ద్వారా లభ్యమైన మిగులును వినిమయదారులకు, లేదా జాతీయ రక్షణకూ దత్తంచేయాలి.

3. పనిలో అశ్రద్ధ, అజాగ్రత్త అస్థిరీ నష్టకరమైన చర్యలనూ సాధారణ ఉత్పత్తి క్రియలలో కుంటుపరచు లేదా భంగపరచు కార్యక్రమాలనూ, గైరుహాజరూ సెలవులు పెట్టుట వగైరా ఉత్పత్తి నిరోధక కార్యక్రమాలను కార్మిక సంఘాలు వ్యతిరేకించాలి పై చర్యలను కార్మికులు గర్హించాలి ఇలాగే అధికోత్పత్తి కుంటువడే ఎట్టిపనులనూ యజమానులు కూడ చేయరు

4 సాంకేతికులూ, నిపుణులైన కార్మికులు రక్షణ కృషికి అవసరమైన ఎట్టి కృషిలోనైనా పనిచేయాలి సాంకేతిక శిక్షణత్వరగా అభివృద్ధిచేసి అవసరమైన నిపుణతగల నిబ్బందికి పరిశ్రమల కందించుటకు అందరూ సహకరించాలి.

5 అయితే కార్మికుల శ్రేయస్సుకూ, ఆరోగ్యభద్రతకూ పైచర్యలు ఆటంకముకారాదు.

ధరల స్థిరీకరణ

పారిశ్రామిక, అవసర ధరల పెరుగుదల నిరోధానికి ఉత్పత్తిదారులూ, కొనుగోలు దారులూ ప్రభుత్వమూ తగు చర్యలు తీసుకొనవలెను కార్మికులకు జీవితావసర వస్తువులు సరసమైన ధరలకు లభించుటకు వీలుగా ప్రతి పరిశ్రమలోనూ ప్రతి పారిశ్రామిక కేంద్రంలోనూ వినిమయదారులు సహకార సంఘాలను స్థాపించాలి. ఈ స్థాపనకు యజమానులూ, ప్రభుత్వమూ తోడ్పడాలి.

పొదుపు

పొదుపుచేసి జాతీయ సంపదను అధికచేయుటలోని అవసరాన్ని కార్మికులకు నచ్చ చెప్పుటకు యజమాని కార్మిక వర్గాల కృషిచేయాలి. పొదుపు చేసిమిగులు ఆదాయాలద్వారా సుఖజీవనాన్ని, జాతీయ రక్షణ కృషినీ సాధించుటకు కార్మికులూ, వారి సంఘాలూ కృషి చేయుటకు అంగీకరించడమైనది. జాతీయ రక్షణ నిధికి కార్మికులు ప్రతి నెలా ఒకరోజు వేతనాన్ని సమర్పించుట లేదా ఒక రోజు వేతనంలో జాతీయ రక్షణనిధిబాండ్లను కనుగోలు చేయుటా

(మిగతా 6 వ పేజీలో)

వేదుల జగన్నాధరావు

[ప్రధాన కార్యదర్శి రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్]

నింగినంటే స్టెయిన్‌లెస్ స్టీల్ సౌధం



1912లో ఇద్దరు జర్మన్ ఇంజినీర్లు స్టెయిన్‌లెస్ స్టీల్ కనుగొనడంతో వివిధ పరిశ్రమలకు ఉపయోగపడే మరో ముడి పదార్థం అవతరించింది క్రుప్ అనే జర్మన్ పారిశ్రామిక సంస్థ ఈ లోహంతో తయారు చేసిన వివిధ వస్తువులను ప్రపంచానికి అందించింది. 1919లో శాస్త్ర వైద్య పరికరాలను తయారు చేసారు నేడు నింగినంటే స్కైస్క్రాపర్ సౌధాలను సైతం స్టెయిన్‌లెస్ స్టీల్ చట్రాలతో నిర్మిస్తున్నారు. 700 టన్నుల స్టెయిన్‌లెస్ స్టీల్‌తో న్యూయార్క్‌లో నిర్మితమైన క్రిస్లర్ నిధాన్ని పై చిత్రంలో చూడవచ్చు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం-భారత దేశంపై చైనాయుద్ధం

7

[ఈ వ్యాసం ఆరవ భాగం డిసెంబర్ 29వ తేదీ సంచికలో వెలువడింది.]

చైనా భారత దేశంపై దాడి చేయడం- ఆసియా-ఆఫ్రికా దేశాల ఐక్యతను భంగపరుస్తుంది. (2) తటస్థ దేశంగా వున్న భారతదేశాన్ని అమెరికా కూటమికి అనుకూలంగా మార్చుతుంది. (3) ప్రపంచాధిపత్యమునకు ఉవ్విళ్ళూరుతున్న కమ్యూనిస్టు దేశాల యుద్ధోన్మాదుల కుట్రలకు అవకాశం ఇస్తుంది ఇది కమ్యూనిస్టు వైఖరి సారాంశం. అంటే చైనా చేస్తున్న దాడి దురాక్రమణ కాదన్నమాట. చైనా ఆధిపత్యమును నిర్భయం చేసుకొని ఒరిగే సర్వసామ్రాజ్య చర్య కాదన్నమాట. చైనా దురాక్రమణ వలన కోల్పోయేది భారతస్వాతంత్ర్యం కాదన్నమాట. ఆసియా-ఆఫ్రికా రాజ్యాల ఐక్యతచెదుతుందనిబెదద. అంటే ప్రజాస్వామ్యమును హత మార్చను జరుగుతూండిన ముఠా ప్రయత్నాలు దెబ్బతింటాయనిబెంగ. భారత స్వాతంత్ర్యము ప్రమాద పరిస్థితులలో పడ్డ ఆపదకాలంలో ఆదుకున్న అమెరికా - తదితర ప్రజాస్వామ్యదేశాలు యుద్ధోన్మాదులని, భారతదేశంవారి వైపు మొగ్గితే కమ్యూనిస్టు సర్పాల ఆట కట్టుతుందనే ఆందోళ వగైరాల వలన చైనా దాడి పొరపాటంటారు.

తీర్మానం కమ్యూనిస్టుపార్టీలుగర్హితమైన ముఠాలు ఎవరికీ తోచిన నిర్వచనం వారు ఇచ్చుకొనను చక్కగా పుపయోగిస్తుంది మినహా దీని ప్రాధాన్యత ఇంకేమీలేదు. దీని తర్వాత కమ్యూనిస్టులు ప్రారంభించిన ప్రచారం (బహిరంగ ప్రచారం) (1) క్రష్చమీనన్‌ను తొలగించిన అభివృద్ధి నిరోధకులు నెహ్రూనే తొలగించచూస్తున్నారు. జాగ్రత్త. (2) నెహ్రూను నెట్టివేసి తటస్థ విధానమునే రద్దుచేసి అమెరికా దేశాన్ని అమ్మివేస్తారు జాగ్రత్త (3) రష్యా మొదలైన కమ్యూనిస్టుదేశాల వత్తిడితో చైనా శాంతిమార్గంపట్టింది. రాజీలేసుకొని ప్రపంచయుద్ధం కాకుండా చూడాలి-అనేది కమ్యూనిస్టుల ప్రచార ధోరణిలో కృష్ణమీనన్‌ను-నెహ్రూను దేశంలో కమ్యూనిస్టులు మినహా మిగిలిన వారంతా నాశనంచేయ్యను ప్రయత్నిస్తుంటే - కమ్యూనిస్టులు రక్షిస్తున్నట్లు చిత్రించి, అల్లా నెహ్రూ నీడనదాగి నాటకమాడే ప్రయత్నంమినహా ఇందులో నిజాయతీ ఏమీలేదు. వారి వాదమును సాగదీస్తే అసలు రంగు సులభంగానే బయటపడుతుంది. అభివృద్ధి నిరోధకులకు లొంగిన నెహ్రూ కమ్యూనిస్టునాయకుల అరెస్టుచేశాడని అదే నాటితో చెప్పుకొచ్చారు. మాస్కో-పెకింగ్ రేడియోలు ఇదే ఇది. అల్లా గేవళ్ళిమ దేశాలకు సంబంధించుకొని స్వాతంత్ర్యమును రక్షించుకొనడం అభివృద్ధి నిరోధకం. అల్లా గేతటస్థవిధానానికి కమ్యూనిస్టులుఇచ్చే నిర్వచనం చాలా వింతంగా వుంటుంది

భారతదేశం తటస్థవిధానం చేపట్టింది. దేశాన్ని కమ్యూనిజానికి బలి ఇవ్వనుకాదు. "లేక కమ్యూనిస్టుదేశాల మల్లే పొరుగుదేశాల స్వాధీనం చేసుకొనను శాశ్వత యుద్ధ అవసరాల పేరుతో ప్రజలను పీడించనూలేదు. యుద్ధ వివరాలుగా విభజించండిన ప్రపంచంలో తటస్థ వైఖరి వహించి-అందినవరకూ అందరినుండి సహాయంపొంది-దేశంలో తగినంత పెట్టుబడిని ప్రోగుచేసి దేశాభివృద్ధిని సాగించేవిధానమే తటస్థవిధానం

ఏదో ఒక శిబిరాన్ని వెనుకవేసుకొని నాటకం. ఆడడం తటస్థ విధానం కానేరదు. కమ్యూనిస్టులు ఆశించే తటస్థ విధాన స్వరూపమేమిటి? చైనా దురాక్రమణతో బహిర్గతమైంది. ప్రజాస్వామ్యంపై కమ్యూనిస్టు దేశం యుద్ధం ప్రకటిస్తే కమ్యూనిస్టు కూటమి వైఖరి అవలంబించుతుందోకూడా వెల్లడయింది. నేటిప్రపంచంతో దేనికదివంటరిగా నిలబడి స్వాతంత్ర్యమును పరిరక్షించుకొనే దేశమంటూలేదు-అది దుస్సాధ్యముకూడాను. అందువలన ఎప్పుడో సంభవించనున్న యుద్ధానికి ప్రారంభంవుండి సిద్ధమవటమంటే భారత దేశంలాంటి వెనుకబడిన దేశాలు అభివృద్ధినిసాధించడం దుర్లభమయివుండేది. అంతేకాకుండా ఏదేశరక్షణ అయినా ప్రపంచంలో నేడున్న విదేశాంగ సంబంధాలు, ఆయా దేశాలు పాటించే విలువలనుబట్టి-వాటికి అంతర్ జాతీయ రక్షణలు లభించుతుంది. యీ విషయం కూడా చైనా దురాక్రమణతో విస్పష్టమైంది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు విలువనిచ్చే దేశాలు అనూహితంగా భారత దేశంవైపు నిలబడ్డాయి. సర్వస్వం ఒడ్డి పోరాడను సంసిద్ధమయ్యాయి. తటస్థ విధానంవలన దేశాభివృద్ధి దేశరక్షణకు తగినబలం లభించింది. భారత రక్షణ మీద ఎవరు తోడ్పడుతారో వారు ఆదేశ మిత్రులు భారత స్వేచ్ఛను హర్షించ ప్రయత్నించేవారు ఆదేశానికి శత్రువులు. మిగిలినవారు తటస్థులయితే వారియెడల భారతదేశం తటస్థమే వహిస్తుంది.

తటస్థవిధానానికి సహేతుకమయిన అర్థం అదయితే-అట్టిదేశానికి తోడ్పడే మిత్రదేశాల దయ్యబట్టి - వారినుంచి సహాయంపొందడం అభివృద్ధి నిరోధకం అని వాపోవడం ఏమి తెలియచేస్తుంది. కమ్యూనిస్టు చైనాకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుదేశాలు ఆయుధాలుఇవ్వవు. అమెరికా మొదలైన దేశాలనుండి ఆయుధాలు తీసుకోకూడదు. అంటే అర్థం చైనాకు రిక్తహస్తాలతో దాసోహం గమ్మనేగదా? భారత కమ్యూనిస్టుల విధానాల అర్థం అల్లా వుంది. వివిధ అభిప్రాయములకు అవకాశమున్న అతీర్మానమునయినా అమలుజరుపను పార్టీ సిద్ధంగాలేదనేది అందరూ ఎరిగిందే చైనా అనుకూలురని చెప్పబడేవర్గం అన్నిన విభిన్న అర్థములనిచ్చే తీర్మానమునుకూడా ఒప్పుకొనలేదని-అవసరమైతే, పోటీ పార్టీని నిర్మాణము నకు సంసిద్ధమయిందని-యీ విషయాన్ని ఏనికట్టి అరెస్టులు చెయ్యడం జరిగింది. దీని తర్వాత పరిణామం మరింత స్పష్టంగా కమ్యూనిస్టు వైఖరిని వెల్లడిస్తూంది. భారత కమ్యూనిస్టుపార్టీ తీర్మానమును రవ్వన్ కమ్యూనిస్టు పత్రికలు ప్రకటించ నిరాకరించడం-భారత-చైనా సరిహద్దు విషయమై కృష్చేవ్ చేసిన ప్రసంగం-కమ్యూనిస్టుల అరెస్టులు అయన ఖండించడం వగైరాలు జరిగాయి. ఇదేకాలంలో వివిధ రకాల వార్తలు బెంగాలు, పంజాబు, మధ్య ప్రదేశ్, లోంజాయి, ఆంధ్రమొదలైన రాష్ట్రములను నుండి వింటున్నాము, కమ్యూనిస్టు పార్టీలో ముఠా పోరాటములకు ఇది ఆస్కారమేకాని యీసమస్యపట్టాలి అంతగా చీలించినది లేదని-అతివాదులు-మితవాదులు- మధ్యస్థులు- అందరి మధ్య యీ విషయంలో అంత అనుకోదగిన వైరుధ్యములు లేవని యీ సమయంలో చైనా తొందర పడడం మంచిది కానది ఎట్టకేలకు చైనా శాంతిని కోరుతుంది కావున కమ్యూనిజం మంచిదేనని ధోరణిలో అంతా ఒక్కటే.

ఇక స్వతంత్ర, సోషలిస్టు జనసంఘ వగైరా పార్టీలకు కాంగ్రెసుకూ పాలసీల విషయంలో విభేదాలున్న మాట వాస్తవం. కాని స్వాతంత్ర్యం-ప్రజాస్వామ్యం, చైనా దురాక్రమణ ప్రతిఘటనలో అందరి అభిప్రాయమూ ఒక్కటే. పోతే కమ్యూనిస్టు చైనా విషయంలో అజాగ్రత జరిగిందని, తటస్థ విధానం వలన బలహీన పడామనే వాదం వారు చెస్తున్నారు. కాంగ్రెసు విధానములు శంకించి దేశి-రాజకీయంగా వారి మార్గం సరి అయినదని చెప్పుకొని బలపడే రాజకీయ ఎత్తు గడవావచ్చు. ఈ తరుణంలో అవాదనకు ఆస్కారం లేదని గత రెండుసంవత్సరాల పరిష్కారం రుజువు చేసింది ఇచ్చట గ్రహించవలసింది -యీ పార్టీ ఒత్తిడి ఏ వైపు నుండి ఏ తత్వం నుండి సాగుతుంది అనే విషయం దేశ రక్షణకు చైనాతో తుదిక్షణం వరకు పోరాడాలి యీ పోరా

(మిగతా 4వ పేజీలో)

జి. సి. కొండయ్య

ఎం. ఎల్. ఎ.

చైతన్య స్రవంతి:

సడలే సత్యాలు

"మరణం జీవితానికి గమ్యంకాదు జీవితంలోని అనేక సంఘటనలలో అది ఒక సంఘటన మాత్రమే" అంటాయి. నిజమేనేమో అనిపిస్తోంది. రోజూకొన్ని గంటల పాటు నిద్రపోయినట్టే, కొన్ని రోజులపాటూ, ఏళ్ళపాటూ, దీర్ఘనిద్రపోవడమే మరణమేమో! అయితే ఒక నందేహం బట్టపాతదయినివిధి పోయినట్టే యంత్రం, పనిచేసి పనిచేసిపాడయిపోయినట్టే, శరీరపు బురఖా కూడ పాడవుతుందనుకో. అప్పుడు వ్యక్తిత్వక్షీణానిని విడవవలసిందే. అలా విడిచిన తర్వాత వ్యక్తి కేవలం మనసు-ఆత్మతోనే జీవయాత్రసాగించి, తిరిగి మామూలు

వి. యస్. రమాదేవి

నుంచి నిద్రమేల్కొన్నట్టే, మరొక శరీరపు బురఖాలో ప్రవేశిస్తాడా!....అసలు చచ్చిపోవడమంటే శరీరాన్ని విడవటమేనా?....శరీరాన్ని విడవకుండా చనిపోయే పిలుపూత్రం ఎందుకు లేదు? ఎందుకంటే మరణం జీవితానికి అంతం కాదు జీవితంలోని ఒక సంఘటన అనుకున్నప్పుడు, మరణం, కేవలం జీవి శరీరాన్ని విడవడంవల్లనే సంభవిస్తుందనేమిటి! శరీరం ఉండికూడ దాని ఉనికిని గమనంలో ఉంచుకోకుండ, కేవలం మానసికంగానే జీవిస్తే, ఆ వ్యక్తి మరణించినట్టుకదా?....

కేవలం మానసికంగా జీవించి, శరీరపు ఉనికిని గుర్తించని వ్యక్తులు. మరణించి కేవలంమానసికజీవితాన్ని గడుపుతున్న వారితో సంబంధ బాంధవ్యాలు పెట్టుకోగలిగితే బాగుంటుందికదూ! సాధ్యం అవుతుందా అది!

జీవితానికి అర్థంఏమిటి? ఆదర్శమే మిటి? పుట్టాంకనుక జీవించడం; జీవించుటమన్నాం కనుక అందంగా జీవించగలిగితే బ్రతకడమూనా? ఎప్పుడోకప్పుడు చావుతప్పదని,ఈ భౌతిక శరీరాన్ని విడవాలని ప్రతి జీవికితెలుసు....కాని ఆ సంగతిని ఎప్పటికప్పుడు మర్చిపోయి, ఎన్నో ఆశల్ని పెంచుకుంటు, కలల్ని కంటూ, ఏమిటేమిటో సాధిద్దామనుకుంటూ సాగిపోతూఉంటుంది. చెప్పి పెట్టకుండాఎప్పుడోగాలిపటపు దారంలాంటుటుక్కున తెగిఉరుకుంటుందిజీవం....

ఒక్కొక్కసారి జీవి తనమనుతాపే జీవి కోవాలేమో! తాన్ని పరిసమాప్తం చేసుకోవాలనుకుంటుందేమోకదూ! .... శరీరం ఒక బంధిఖానాలాగా బాధిస్తుంది. "సర్వవ్యాప్తంకావాలి. సర్వాన్ని వాలో ఇముడ్చుకోవాలి" అని తహతహలాడుతుంది. మనసులో కాని శరీరం అడ్డుతగులుతుంది.

తన అశక్తతను వెల్లడిస్తుంది. అప్పుడెంతో గుంజాటనగా ఉంటుందికదూ! మనసు గిజగిజలాడుతుంది....శరీరాన్ని ఛేదించుకుని బయటపడదామని తెగపెనుగులాడుతుంది మనసు. ప్రయత్నపూర్వకంగా మనసు బయటపడగలిగితే దానినీ చాపేఅంటారా?....శరీరంలో జీవం, మనసు లేక పోవడమే మరణమా?....అలాంటప్పుడు ఆబాధ శరీరానిదేకాని, మనసుదికాదుగా భౌతిక మరణం తరవాత కూడా మానసిక జీవనం జరిగేనీలుంచా అయితే!

ఏమిటో ఆలోచించినకొద్దీ ఊహించినకొద్దీ ఇంకా ఇంకా లోతు మాయ హెచ్చిపోయి, ప్రాణి చాలా తెలివిగలదాన్నని గర్విస్తుందే....కాని ఎంత అల్పమైనది"అనిపిస్తుంది.

"ఎక్కడా జీవితానికి లంగరందడం లేదు. ఏదో లక్ష్యంఉంది అదేదో తెలుసుకోవాలని ఆరాటపడి, ఉన్న అందనువీడి. ముందుకు కాలిడితే అదీఅందక, ఉన్నదిపోయి మధ్యలో ఊగిసలాడుతున్నట్టుగా ఉంటుంది" అంటావు.... నిజమే. ఉన్నదీ చూస్తున్నదీ శాశ్వతం కాదనిపిస్తుంది. ఇంకాఏదో నిత్యమూ. సత్యమూ అయినది ఉంది. అదేమిటో తెలుసుకోవాలని ఆరాటపడతాం. అన్వేషణకు దిగుతాం. అయితే మార్గం తోచదు ఒకరిది మనకు సరిపడదు. ఎవరికి వారళ్ళమే ఎవరికత్యాసుసారం వాళ్ళం మార్గాన్ని ఏర్పరచుకుంటూ పోతాం....ఆబోవటం ముందుకా, వెనక్కా అని ఒక్కొక్కసారి మనలో మనకే మథన. ఆత్మ పరిశీలన మొదలు ఇలా రకరకాలరాపిడులకు లోనవుతూ సాగుతూనే ఉంటాం....ఈ మానసికపు ఆకలిని తీరడం అనేది లేదనిపిస్తుంది.... తీర్చుకొంటున్నకొద్దీ పెరుగుతూ ఉంటుంది....ఆలోచించినకొద్దీ అనుమానాలు సందేహాలు....గందరగోళం తీర్చేదెవరు?....చివరకు మనకుమనమే తీర్చుకోవాలి ఆరాటపడి, ఉన్న అందనువీడి. ముందుకు కాలిడితే అదీఅందక, ఉన్నదిపోయి మధ్యలో ఊగిసలాడుతున్నట్టుగా ఉంటుంది" అంటావు.... నిజమే. ఉన్నదీ చూస్తున్నదీ శాశ్వతం కాదనిపిస్తుంది. ఇంకాఏదో నిత్యమూ. సత్యమూ అయినది ఉంది. అదేమిటో తెలుసుకోవాలని ఆరాటపడతాం. అన్వేషణకు దిగుతాం. అయితే మార్గం తోచదు ఒకరిది మనకు సరిపడదు. ఎవరికి వారళ్ళమే ఎవరికత్యాసుసారం వాళ్ళం మార్గాన్ని ఏర్పరచుకుంటూ పోతాం....ఆబోవటం ముందుకా, వెనక్కా అని ఒక్కొక్కసారి మనలో మనకే మథన. ఆత్మ పరిశీలన మొదలు ఇలా రకరకాలరాపిడులకు లోనవుతూ సాగుతూనే ఉంటాం....ఈ మానసికపు ఆకలిని తీరడం అనేది లేదనిపిస్తుంది.... తీర్చుకొంటున్నకొద్దీ పెరుగుతూ ఉంటుంది....ఆలోచించినకొద్దీ అనుమానాలు సందేహాలు....గందరగోళం తీర్చేదెవరు?....చివరకు మనకుమనమే తీర్చు

అసిరి-దొర

"దొర" ఒంటినిండా మెత్తటి శాలువా కప్పుకొని ఒక చేతిలో బ్యాటరీ లైటు, రెండో చేత్తో కర్ర పుచ్చుకొని నడుస్తున్నాడు. కాళ్లకి వున్న చెప్పులు కిర్ కిర్ మంటున్నాయి. అతని వెనక "అసిరి" నడుస్తున్నాడు. ఒంటినిండా కంబళి కప్పుకొని, ఒక చేతులో లాంతరు రెండో చేతితో కర్ర పుచ్చుకొని నోటిలో చుట్ట వెలుగుతూ అసిరి మొహం నల్లగా కొరివి దెయ్యంలాగా కనిపిస్తోంది అవి నూర్పిడి రోజులు దొరగారి వుత్తరపు పొలంలో కుప్ప దిగేశారు. బారెడు పొద్దుండగానే నూర్పిడి అయిపోయింది. కాని ముదరట్టపు గాలి పని అంతా పాడు చేసి పారేశింది. రాత్రి కళ్లం దగ్గర కావలాకి వెళ్తున్నారిద్దరు,

అసిరి తల పైకెత్తి చూసాడు అబ్బా అప్పుడే గొరకొయ్యలు నెత్తి మీద కొచ్చాయే. దీనిసిగ తరగా. శీతాకాలం పొద్దు ఇట్టే పరిగెడుతుంది. ఇంటికెళ్ళి అన్నం తిన్నామడోలేదో అప్పుడే చాలాపొద్దు పోయింది: అని అమావాస్య రోజులు, చేతిలో లాంతరు వెలుతురు తప్ప చుట్టూ చీకటిగా వుంది. అసిరి కాలుస్తున్న చుట్ట సోట్లోంచి తీసి తుపుక్కున వుమ్మేశాడు "చుట్ట బాగా కాల్తోంది. పొగాకు మహాకమ్మగా వుంది. మంచిదే తన బామ్మరిది తన కోసం ప్రత్యేకం లంకనుంచి పంపాడు" అనుకున్నాడు. నడుస్తున్న అసిరి దృష్టి లాంతరు వెల్తురులో ముందర నడుస్తున్న దొరమీద పడింది. పన్న గాపొడుగ్గా ఈతబరికల్లే వుండేదొరనడుస్తూ ఉంటేచూడటానికిఅందంగా కనిపిస్తాడు. దొరచాలా మంచివాడు. బాగా చదువుకున్నాడు కూడా మరింత పెద్ద చదువు చదువుకున్న దొర మంచి వుద్యోగం చెయ్యకుండా ఈ మట్టిలో ఎందుకు తిరుగుతాడో తనకి అర్థం కాదు. ఆసంగతి చాలాసార్లు దొరని అడగాలని అనుకున్నాడు కూడా. కాని అడిగే ధైర్యం లేకపోయింది.

తన దొర ఆ వూరంతకీ పెద్ద ఖామందు. ఆయన ఇల్లే ఒక పెద్ద సంస్థానంలాగా వుంటుంది. దొడ్డినిండా చాలా గొర్లువుండేవి. తన శాతముత్తాతల దగ్గరనుంచి దొర దొడ్లో బతికిన వాళ్లే, తను గొలే పెట్టినప్పట్టి నుంచి దొర దొడ్లోనే తిర్గి అడుకుంటూండే వాడు దొరగారి దొడ్లో "మచ్చల" ఆవు పెయ్య అంటే తనకెంతో ఇష్టం. తను ఎప్పుడు చాంతోనే ఆడుకొనేవాడు దానితోపాటు పరిగెత్తి ఆడుకుంటూంటే దొర అనేవాడు ఒరే అసిరి. నువ్వు దాన్ని పట్టుకుంటే నీకిచ్చేస్తాలా అని దొరకితనంటే చిన్నప్పటి నుంచి ఎంతో ఇది.

తను పుట్టి ఎన్నాళ్లయిందో తనకే తెలవదు. అసలు తన వాళ్లలా ఎవరైనా అతడు ముక్క వచ్చిన వాళ్ళన్నా వుంటేగా తెలవటానికి వూళ్లో వాళ్లు ఎవరైనా "అసిరీ, నీకెన్నేళ్లురా" అనేవాళ్లు, వాకేం తెలుసు! మా అయ్య నడగండోయ్, అనేవాడుతను. అమ్మ అప్పుడప్పుడు ఎక్కింటోళ్లతో అంటూ వుండేది. "మా అసిరి గాడు పెద్దవు ప్పెన.లో పుట్టాడని" మరి తనకి అదేలెక్క ఒకసారి పెద్ద వుప్పెన ఎప్పుడొచ్చిందని దొరనడిగాడు. ఎందుకురా అసిరీ అన్నాడు దొర. నేను అప్పుడు పుట్టానంట, అందుకని అన్నాడుతను.

"నువ్వు ఎప్పుడు పుట్టినా సీతాలు (అంటే మా ఆడది) నీకంటే చిన్నదే లేరా" అన్నాడు దొర నవ్వుతూ, దొర మాటలు వింటుంటే తనకి చచ్చే సిగ్గేసింది.

నడక బాగానే సాగుతోంది, అయితే దొరగారి ఉత్తరపు పొలం కూడా చాలా దూరం. ఇంకా చాలా నేవు నడిస్తే గాని చేరుకోలేరు. నడకతో పాటు లాంతరు కూడా తోగుతూ వస్తోంది. ఇప్పటికి డొంక దాటి రామినాయుడు గారితోవులోకి వచ్చారు ఇద్దరూ. తోవులో కాలి దోవ తప్ప వేరే సరైన బాటలేదు. కాలి దోవకి రెండు వైపులా గడ్డి గుబురుగా పెరిగి "గీ" మంటూ వుంది. ఆ అమావాస్య చీకటిలో తోవులో చెట్లన్నీ దెయ్యాలు లాగా నిలబడి నట్లున్నాయి. వాళ్ల అడుగుల చప్పుడు తప్పతోవులో మరే శబ్దం వినిపించటం లేదు, దొర ముందర నడుస్తున్నాడు మాట్లాడకుండా, అసలు దొర ఎప్పుడూ అంతే. ఎక్కువగా మాట్లాడడు. తను ఆలోచనలో పడ్డాడు ఈ రామినాయుడు తోవు అంటే తన కెంతో ఇష్టం చిన్నప్పుడు ఇక్కడే ఎక్కువగా గడిపేవాడు. ఆ మామిడి చెట్లమీద కూర్చొని మామిడికాయలు తింటూంటాం బలే సరదాగా వుండేది. ఇక్కడే వయసులో వున్నప్పుడు, తనకి సీతాలుకి తొలిచూపులు కలిసాయి. అక్షణం తనకి ఇప్పటికీ కళ్ళకి కట్టినట్టు జ్ఞాపకం అయితే చూపుల

గ్రహస్థితి

కర్కాటకంలో కుజ రాహువులు వృశ్చికంలో శుక్రుడు ధనుస్సులో రవి మకరంలో శని బుధ, కేతువులు కుంభంలో గురువు. మేష, వృషభ మిథున కర్కాటకాలలో చంద్రుడు

ఈవారం గ్రహబలం

6-1-1963 మొదలు 12-1-1963 వరకు

మేషం

(అశ్వని, భరణి కృత్తిక1)

మీ ధైర్యానికి తగినట్లు ప్రోత్సాహం కూడా లభిస్తుంది ఇతరులతో వ్యవహరించే టప్పుడు మీశక్తి సామర్థ్యాలు వినియోగించి గౌరవం సంపాదించుకుంటారు. మీకు కొందరు వ్యతిరేకులు ఉన్నా మీ ఎదుటకు ఎవరూరాలేరు కోర్టు కచ్చేరి వ్యవహారాలలో మీరు సమయోచితంగా సర్దుబాటు చేసుకొని ఎదుటవారికి నొప్పి కలగకుండా పనులు చక్కచేసుకుంటారు. పుణ్యకార్యాలలో పాల్గొంటారు. బంధువృద్ధి కలుగుతుంది. దైవకృపవల్ల ఏదో విధంగా ఆదాయం వస్తున్నా మితిమీరినఖర్చుల వల్ల చేతిలో ఏమీ మిగలదు. బంధువుల శుభ కార్యాలలో మీరు కలుగచేసుకోవలసిఉంటుంది. అత్యవసర ప్రయాణాలు చేసారు. సంతానంవల్ల సంతోషం కల్గుతుంది. విద్యావ్యాసంగాలలో ఎక్కువ కృషి చేయలేరు. పాడిపంటలు తృప్తిగా ఉండును. వ్యవసాయ పనులలో తీరిక ఉండదు. వృత్తి వ్యాపారాలలో క్రమ అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో ఉత్సాహముంటుంది.

వృషభం

(కృత్తిక 2,3,4. రోహిణి మృగశిర1,2)

గ్రహబలం అనుకూలంగా ఉంది. ఏ పనియందు ముందుకు పోగల్గుతారు. అందుకు తగిన అవకాశాలు కన్పించును. వ్యతిహారగా ఉన్న చమత్కారం కూడా రాణిస్తుంది. ఉపకారాలు చేస్తారు అయితే అటువంటి విషయాలలో అతిగా పోవడం మంచిదికాదు. శత్రుబాధలు. వ్యవహార భయం ఉండవు. హోదాలో ఉన్న వ్యక్తులు మీకుఅండగా ఉంటారు. ఆదాయం బాగుంటుంది. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. అయినా ఇబ్బందు లుండవు. పుణ్యకార్యాలలో పాల్గొంటారు. అగ్రిమెంట్లకు కొన్ని అటంకాలు మొదటిలో కనిపించి చివరకు సర్దుకుంటాయి బంధువులతో స్వల్ప అభిప్రాయ భేదాలువచ్చును. సంఘంలో గౌరవం ఉంటుంది. దాయాదులతో భూగృహ సంబంధమైన ఆలోచనలు చేస్తారు. పాడిపంటలు మీ అంచనా ప్రకారం చేతికందవేమోననే సందేహాలు పడతారు. వినోదాలతో కాలక్షేపం చేస్తారు. వృత్తి వ్యాపారాలలో తీరిక ఉండదు. ఉద్యోగంలో ఎంతపనైనా చేసుకుపోతారు.

మిథునం

(మృగశిర3,4, ఆరుద్ర. పునర్వసు1,2 3)

ఏ పనిలో ప్రవేశించినా పట్టుదలతో నిర్వహిస్తారు. కొందరు ఒక విధంగా మీయందు గౌరవం, మరోవిధంగా భయంతో ఉంటారు. మీమనసులో ఎవరికీ అవకాశం తలపెట్టక పోయినా మీ మాటతీరు పెళుసుగా ఉండడంవల్ల ఏమి చేసి పోతారో అని ఇతరులు అనుకుంటారు. గృహస్థజీవితంలో వచ్చే మార్పులవల్ల శాంతిసుఖాలు కనిపించవు అనారోగ్యాలు. కలుగుతూ ఉంటాయి తదాయానికి మించిన ఖర్చులు చేస్తారు. పిల్లల వల్ల కూడా అతృప్తి కలుగుతుంది. అందువల్ల బయట ఎక్కువగా గడుపుతారు సౌకర్యల మీద పూర్తి బాధ్యతలు వదలడం మంచిది. కాదు భారీ బారపాట్లు తరువాత సర్దుబాటు చేయడం కష్టమౌతుంది. మీరు అంతరంగిక చికాకులు ఎన్నిఉన్నా బయటకుకన పళ్ళకుండా నటిస్తారు, కోర్టు కచ్చేరి పనులు పూర్తి అవుతాయి నైరాగ్యం దైవచింతన పెరుగుతుంది పాడిపంటలు కృప్తిగా ఉండవు వృత్తి వ్యాపారాలలో తొందరపాటు పనికిరాదు ఉద్యోగంలో మాట పడకుండా కాలక్షేపం చేస్తారు.

కర్కాటకం

(పునర్వసు. 4. పుష్యమి, ఆశ్లేష)

మీరు ఎవరిమాట నమ్మి ఏపని తలపెట్టకండి మీకు అన్నివిధాలా సహాయం చేస్తామని ప్రోత్సహించి మీరు తీరా పనిలో దిగిన తరువాత మళ్లీ కనపడరు. రాధ్యమైనంత వరకు స్వశక్తి మీద, దైవబలం మీద ఆధారపడడం మంచిది ఒక మిత్రునికి సహాయం చేస్తూ ఇతరులతో విరోధాలు తెచ్చుకుంటారు, మాటలలో నిదానం అవసరం కుటుంబంలో భార్యా పిల్లల మీద విసుగుదల చెందుతారు. దేతికిపచ్చేడబ్బు ఉండదు. అప్పులు చేసి నిత్యకృత్యం భర్తులు నడుపుతారు ఆస్తిపాస్తులకు సంబంధించిన పనులు అనుకూలంగా కలనివస్తాయి. సాహస ముఖం పొందుతారు. శుభ కార్యాలోచనలకు మధ్య వర్తులవల్ల ఇబ్బందులు వచ్చును కాని వెంటనే మీ స్వబుద్ధితో సర్దుబాటు చేసుకుంటారు. బంధువులు మీ సహాయం పొందుతూ మిమ్మలను నిందిస్తూ ఉంటారు, వ్యవహారాలకు దూరంగా ఉండండి కాంట్రాక్టుపనులు అగ్రిమెంట్లు సక్రమంగా జరుగవు. ఉద్యోగ వ్యాపారాలు సామాన్యంగా సాగిపోతాయి.

సింహం

(మఖ పుబ్బ ఉత్తర, 1)

మీరు స్వతః సిద్ధమైన మనోనిగ్రహంతో ఎన్ని చిక్కులు వచ్చినా ఎదుర్కొంటూ తలపెట్టిన కార్యాలు పూర్తి చేస్తారు. గౌరవము నిలబెట్టుకుంటారు బంధువుల తగాయిదాలలో పాల్గొనడం మంచిదికాదు. స్థిరాస్తికి సంబంధించిన అభివృద్ధికి పెట్టుబడులు పెంచుతారు వ్యవసాయపు పనులలో లాభం పొందుతారు. కుటుంబ విషయాలలో మీరు కర్తవ్యం కలుగచేసుకోకుండా తటస్థంగా ఉండండి వృథా మనస్తాపాలు రాగల సూచనలున్నవి. గవర్నమెంటు ఆఫీసులకు సంబంధించిన పనులకు అధికారుల సహాయముంటుంది. శత్రుబాధలుండవు వ్యవహారాలలో అనుకూలతలుంటాయి బంధురాకవల్ల ఇబ్బందులున్నా, సంతోషం ఉంటుంది కాంట్రాక్టుపనులు శ్రద్ధతో జరిపిస్తారు. డబ్బు ఖర్చు విపరీతంగా పెరుగుతుంది వాహనసుఖం పొందుతారు. ఆరోగ్యాలు బాగుంటాయి వృత్తి వ్యాపారాలలో కొన్ని మార్పు సూచనలు కన్పించును. ఆ మార్పులు మీకు దైవికంగా లాభిస్తాయి. ఉద్యోగంలో ఉత్సాహముంటుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4. హస్త, చిత్త 1,2)

మీ మంచితనాన్ని కొందరు బలహీనతగా భావించి మిమ్ములను వారి స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తారు. అటువంటి వారిని దగ్గిరకు చేర్చడం మంచిదికాదు. స్నేహితుల గృహాల శుభ కార్య నిర్ణయాలలో పాల్గొంటారు. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. బంధురాక ఉంటుంది. డబ్బు ఇబ్బందు లుండవు అందరిని సంతోషపరచడానికి ముందు వెనుకలు ఆలోచించకుండా ఖర్చు చేస్తారు. అధికారులను గురించి ప్రారంభంలో కొద్ది అనుమానాలు వచ్చి వెంటనే సర్దుకుంటాయి. దానధర్మాలు చేస్తారు. కమిషన్ బేరాలు లాభించును. కాంట్రాక్టు పనులకు నౌకర్లను పెంచుతారు. బయట పనుల వత్తిడి వల్ల స్వంతపనులు కొంత వరకు అశ్రద్ధ చేస్తారు. స్త్రీలతో వాగ్వాదాలు రాకుండా చూచుకోండి రాజకీయాలకు మిమ్ములను ప్రోద్బలం చేసి దింపుతారు. వృత్తి వ్యాపారాలలో అందరిని మంచి చేసుకుని నడుచుకుంటారు. ఉద్యోగంలో కొద్ది వినుగుదల కల్గుతుంది

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1 2,3)

మీ మీ గ్రహచారం అన్నివిధాల అనుకూలంగా ఉంది. మీరు ప్రయత్నించిన పనులు జయప్రదంగా నెరవేరుతాయి. మీ అభివృద్ధి కోరేహితోగల వ్యక్తుల ప్రోత్సాహం కూడా ఉంటుంది. ఏవో పనులు చేతినిండా ఉండుటవల్ల తీరికఉండదు రాజకీయాలలో మీకు పదవులు, గౌరవం లభించే అవకాశాలున్నవి ప్రయాణావసరాలు ఉన్నా ఇతర బాధ్యతలు పైన ఉండుట వల్ల ప్రయాణాలు చేయలేరు శుభ పుణ్య కార్యాలయందు అసక్తి పెరుగుతుంది. మీ పలుకుబడిని ఉపకారాలకు వినియోగిస్తారు. ఇతరుల విషయంలో ఉన్న ఆసక్తి స్వంత విషయాలలో ఉండదు. బంధురాకవల్ల కుటుంబం కలకలాడుతూ ఉంటుంది పై అధికారుల విషయంలోను భాగస్తుల విషయంలోనూ అనుమానాలు పడతారు డబ్బు చేతినిండా ఉంటుంది. ఖర్చులు విపరీతంగా చేస్తారు వృత్తి వ్యాపారాలు క్రమాభివృద్ధిగా ఉండును. ఉద్యోగంలో జవాబుదారీ పెరుగుతుంది. వారప్రారంభంలో కొద్ది అశాంతి కల్గించే సంఘటనలు జరుగు సూచనలున్నవి

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ, జ్యేష్ఠ)

మీకు ఏలోటూ లేకుండా దైవం కాపాడుతాడు. కాని మీకు తృప్తి అనేది కనిపించదు. ఏదో లోపమున్నట్టు. మిమ్ములను అందరూ చులకనగా భావిస్తున్నట్టుఊహించుకుంటారు డబ్బు ఎంత వచ్చినా కుటుంబభర్తులకు, డాక్టర్ల బిల్లులకు అయిపోతుంది. ప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులతో సంప్రదింపులు జరుపుతారు.ఎవరికి కావలసినా సహాయం చేస్తారు. కాంట్రాక్టు పనులు నౌకర్లను పెంచి చురుకుగా నడిపిస్తారు. కొన్ని సందర్భాలలో అనుమానాలవల్ల చేసే పనులు మధ్యలో నిలుపుతారు. ఆప్తుని సహాయ సలహాలతో ధైర్యం తెచ్చుకొని తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తారు. కుటుంబ వాతావరణం మీ రనుకున్నంత సంతృప్తిగా ఉండదు.కుజగ్రహశాంతిచేయించుకుంటే మీమనసులో మార్పులువస్తాయి పిల్లల వల్ల కొంత శాంతి సంతోషాలు కల్గును. కోర్టు వ్యవహారాలు, రాజకీయాలకు దూరంగా ఉండండి. వ్యక్తిగత వ్యాపారాలలో చెప్పుకోతగిన మార్పు లుండవు ఉద్యోగంలో స్థాన చలనం వచ్చుననే భీతి కల్గును. 6,7లలో కొంత శుభం కనిపిస్తుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ)

మీ మంచితనం వల్ల ప్రజాదరణ, గౌరవం లభిస్తుంది ఇతరులకు సహాయం చేయడంలోను ధర్మ కార్యాలలోను మీ కృషి ఫలిస్తుంది.మీకు బయట పనులలో ఉన్న చురుకుదనం స్వంత విషయాలలో ఉండదు. బంధువుల వ్యవహారం మీపైన పెట్టుకొనిక్రమపడతారు సాహిత్యరంగంలో మీకుఅభిలాష పెరుగుతుంది. మూతన విషయాలు తెలుసుకుందామనే ఆసక్తి పెరుగుతుంది. యంత్రములు, వాహనములు కొనడం, అమ్మడం లాభిస్తుంది. భాగస్తులతో వాగ్వాదాలు రాకుండా జాగ్రత్త పడండి. ఇతరుల ప్రోత్సాహంతో శక్తికి మించిన పనులు తలపెడతారు. డబ్బుకు లోటుండదు. పిల్లలను సంతృప్తి పరచడానికి ఖర్చు చేస్తారు బంధురాక కొంత విసుగుదల కలిగిస్తుంది పుక్కిటి పురాణాలు. పుకార్లు నమ్మకండి. కమిషన్ బేరాలు, రిజిస్ట్రేషన్ పనులు పూర్తి చేస్తారు. అందువల్ల లాభాలు కలుగును. వ్యవహారాలలో నిష్కర్షగా మాట్లాడాలి, వృత్తి వ్యాపారాలలో చెప్పుకోతగిన మార్పులుండవు ఉద్యోగం మామూలుగా నడిచి పోతుంది.

మకరం

(ఉత్తరాషాఢ2,3,4. శ్రావణం, ధనిష్ఠ 1 2)

మీరు త్రిప్పటతో కూడిన పనులు సాధ్యమైనంత వరకు తగ్గించుకోవడం మంచిది ఇతరులకు సహాయం చేసే సుదర్శాలలో ఎక్కువ జాగ్రతలు పెట్టుకోకండి. స్వంతపనులు అశ్రద్ధ చేయడం జరుగకుండా చుచుకోండి మీ ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోండి. డబ్బును గురించి చికాకులు వచ్చును. ఋణాలు చేసి ఖర్చులను తరుపుకోవలసి ఉంటుంది. స్పెక్యులేషన్ పనిలో ఆశలకు పోవడంవల్ల నష్టపడతారు. వివాదాలు చికాకు కల్గించును. కుటుంబంలో ఇబ్బందు లుండవు. ఆప్తులు ప్రోత్సాహంతో ఉత్సాహం, ధైర్యం కల్గును. ఒక చిరకాల మిత్రుని కలుసుకుంటారు. బంధువులతో అభిప్రాయ భేదాలు. కలహాలు వచ్చే సూచనలున్నవి.కాంట్రాక్టుపనులలో చేసిన పనే తిరిగిచేయవలసివస్తుంది స్థిరాస్తులా వాటి వీలు ప్రస్తుతం తలపెట్టకండి. ఎవరితోను పట్టుదలలు పనికొచకండి భార్యా వర్గ బంధువులలో నష్ట కష్టాలు కలుగవచ్చు. ప్రయాణాలు చేయడం వల్ల గాయాలు తగులు అవకాశాలున్నవి. విద్యుచ్ఛక్తి వల్ల అపాయం రాకుండా చూచుకోండి.ఉద్యోగ వ్యాపారాలలో తృప్తి ఉండదు.

కుంభం

(ధనిష్ఠ 3,4 శతభిషం పూర్వాభాద్ర 1,2,3)

మీకు పనులకు ఆటంకాలు రాకపోయినా మన స్థిమిత ముండదు.కొన్ని సందర్భాలలో ధైర్యం చాలక చేసే పనులు సగంలో వదిలి వెడతారు. మీరు ఆప్తుల సహాయం తీసుకోడం మంచిది. భ్రాతృ వర్గం వల్ల నష్టపడతారు. దైవానుగ్రహం వల్ల అపాయం నష్టాలు తప్పి పోతాయి అవసరాలు గడుపు కుంటారు. కుటుంబంలో ఒడుదుడుకులు రాకుండా కాలక్షేపం జరిగి పోతుంది. బంధువుల రాకవల్ల ఖర్చులు పెరుగుతాయి కాంట్రాక్టు పనులు మామూలుగా పోతాయి పాడిపంటలు తృప్తిగా ఉండును మనసును పరిపరి విధాల పరిగెత్త నీయకుండా స్థిరమైన ఆలోచనలు చేయండి. గవర్నమెంటు ఆఫీసులకు సంబంధించిన పనులకు అధికారులు సహాయం చేస్తారు జూదం వంటి దురాశలకు పోయి నష్ట పడకండి. కమిషన్ బేరాలు చేతికందినట్టు కనిపించి చివర సమయంలో నిరాశ కల్గించును. ఖర్చులు, ఋణాలు, అమ్మడం, కొనడం వల్ల ప్రస్తుతం ఫలితం కనపడకపోయినా ఉత్తరోత్తరా లాభించును. వృత్తి వ్యాపారాలలో శ్రమకు తగిన ఫలితం పొందుతారు. ఉద్యోగంలో స్థానచలనం కలుగ వచ్చు.

మీనం

(పూర్వాభాద్ర 4. ఉత్తరాభాద్ర, రేవతి)

కుటుంబంలో కల్గే స్వల్ప విషయాలను ఎక్కువగా ఆలోచించకండి. మీరు చేయవలసిన బయట పనులు చాలా ఉంటాయి. బంధు మిత్రుల వ్యవహారాలలో మీ ఆధ్వర్యం అవసర ముంటుంది వారి పనులు నెరవేర్చి గౌరవం సంపాదించు కుంటారు. చేతిలో డబ్బు ఉండదు. ఏదో విధంగా సంపాదించి పిల్లలను సంతోష పరచడానికి వస్తువాహనాలు కొంటారు. మీ డబ్బు ఇబ్బందులలో కూడా ఇరుగు పొరుగువారు కష్టపడుతూంటే చూడలేక ఆర్థిక సహాయం చేస్తారు ప్రయాణాలు సాగవు. పిల్లల అనవసరపు స్వల్ప గాయాలు తగిలే సూచనలున్నవి సభలలో సమావేశాలలో పాల్గొంటారు మీకు కావలసిన ఒక వ్యక్తికి స్థానచలనము. ఇతర వారసుల వల్ల దూరం కావచ్చు. గవర్నమెంటుతో సంబంధించిన పనులు అనుకూలించును. వివాదాలు కాకుండా మార్గాన్వేషణ చేయగలరు. ఇతరులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారు. వారప్రారంభంలో శుభవార్తలు అందును. వృత్తి వ్యాపారాలలో తీరిక ఉండదు. ఉద్యోగంలో ఉత్సాహం పొందుతారు.

మీ ప్రశ్నకు జవాబు

జ్యో. సు. వేం. సా (బావునగర్) గవర్నమెంటు ఉద్యోగము దొరుకును. రెండు మాసములలో ఫలింపుకు వచ్చును.

యస్. కృష్ణ (శంకరంపేట) ఉద్యోగ ప్రయత్నము మార్చితదుపరి అనుకూలించును.

మ శ్రీచ. రావు (పీలుఖానా) మీతల్లిగారి ఆరోగ్యం పంకురాత్రి నుంచి బాగు పడును. పైసంవత్సరంలో ఋణ బాధలు తొలగిపోవును.

చ. ఆగయ్య (సికింద్రాబాద్) కొద్ది రోజులలో పని లభిస్తుంది.

ద. న రెడ్డి (కందవాడ) ఉద్యోగము కొద్దిమాసములలో దొరకును. రైల్వే పోస్టులు డిపార్టుమెంట్లలో ప్రయత్నించండి. కుటుంబ పరిస్థితులు కూడా తొందరలో చక్కబడును.

అ. హే. నా. బాబు (విజయవాడ)ఉపాధ్యాయ వృత్తి అనుకూలించును.

ద. శ్యా. ప్ర (సత్తెనపల్లి) పరీక్షలో హ్యాసగుటకు శ్రమ కల్గించును.

మా. మ. రావు (అఫ్జల్ గంజ్) మీ మిషన్ మార్పు తరువాత అమ్ముడు పోతుంది. పరీక్షలో జయము పొందుతారు. పై సంవత్సరంలో వ్యాపార వృద్ధి కనిపిస్తుంది

పి. మా. ప్రభు (గోమవరం) పరీక్షలో అనుకూలము కల్గును. 20వయసులో వివాహం.

పె. రూ. క. రెడ్డి (హైద్రాబాద్) వచ్చే జూన్ మాసములో మీకు సిటుదొరుకును.

బో. జి. వర్మ (కాచగుడా) 22 వయసులో పట్టభద్రుడు అవుతారు. అప్పుడే వివాహం. వచ్చే ఏప్రిలులో భూమి కొంటారు.

చా. చూ. కృష్ణ (నిజామాబాద్) ప్రథమ శ్రేణి లభించే సూచనలున్నవి.

గ. కృ. రెడ్డి (నిజామాబాద్) గ్రాడ్యుయేషన్ పూర్తి అవుతుంది. 1964 లో వివాహం జరుగును. అప్పటినుండి యోగదాయకంగా ఉండును.

మా. కు. (ఇసామియా బజారు) పరీక్షప్యాసవుతుంది ద్వితీయ శ్రేణికి అవకాశాలున్నవి.

డా. చా. స్వామి (నాగర్‌కర్నూల్) సినిమా ప్రయత్నం 21 వయసులో ఫలిస్తుంది.

పా. శి. లాలా (లింగాజిగూడెం) మీ 18వ వయసులో వివాహమగును.

చే. ప్ర. రావు (గుంటూరు) పై విద్యకు కుటుంబంలోవారి అభ్యంతరముండదు.

ఓ. చ. రావు (మంచిర్యాల) మీ 19 వయసులో కోర్ట్. ఎస్. పి. పూర్తి అవుతుంది.

జి. పు. రావు (మంచిర్యాల) చదువు మీ ఇష్ట ప్రకారం పూర్తి అవుతుంది. 23లో వివాహం.

ఎ. శ్రీనివాస్ (తిరుమలగిరి) 1964లో స్థిరమైన ఉద్యోగము దొరుకుతుంది.

అసిరి దొర

(8వ పేజీ తరువాయి)

వెళ్ళాంతోసహా అంతా పోయారు. అప్పటినుంచి చేలమీద కాపలావుండటం బాగా అలవాటయింది. ఆడు రేత్రిళ్లు అవలు నిద్రపోడు లాంతరు పుచ్చుకొని చేలవెంబడే తిరుగుతూ వుంటాడు. ఈణ్ణి చూస్తే అప్పుడప్పుడు కొరివిదెయ్యాలు కనిపించాయని అంటుంటారనుకుంటా. వ్యవసాయం అంటే ఏముంది మాకెడుగింజలు మట్టిలోపోసి పుట్టెడు గింజలు ఇంట్లో పోసుకోవటమేగా అంటారుగాని నిజంగా వ్యవసాయంలో ఎంత కష్టం వుందో చేసేవాళ్ళకి తెలుస్తుందిగానీ పైవోళ్ళకెట్లా తెలుస్తుంది. చేలో గింజలు ఇంటికి చేరేవరకు నమ్మకం లేకుండా తయారైంది కాలం.

"అసిరీ లాంతరు మండుతున్నట్టుంది. కాస్త తగ్గించు"

నిజమే తమ ఆలోచనలోపడిచూడనే లేదు. లాంతరు బుగబుగ మండుతోంది కిరసనాయిలు బుడ్లన్నింటికీ వున్న జబ్బే యిది నాలుగు రోజులు బాగావుంటాయి తరువాత నించి చలిజ్వరం వొచ్చినవానికి మల్లే వణుకుతూ వుంటాయి. లాంతరు కాస్త తగ్గించాడు తను వాలు గడుగులు వేసాడు కాలు క్రిందనుండి ఏదో జర జర పాకి పోయినట్టు చప్పుడైంది లాంతరు పెద్దదిచేసి చూసాడు. ఏమీ కనిపించలేదు. తనకి కొంచెం గుబులుగా నేవుంది. అది త్రాచుపాము కాదుకదా! కొంపతీసి పగపట్టిందంటే ఇంకేమైనావుందా అనుకుంటే తెల్లుకుంటే చచ్చిపోయిన పెద్దయ్య సంగతి జ్ఞాపకం వొచ్చింది. పెద్దయ్య స్వతహాగా ధైర్యం గలవోడంట. ఒకసారి చేలోనుంచివొస్తుంటే త్రాచుపాము అడ్డుపడి నిలేసిందట. చేతిలో కర్రపెట్టి ఒక్కవేట వేసాడుకాని అది తప్పించుకు పారిపోయింది. పెద్దయ్యకు లోపల కొంచెంభయంభయంగా నేవుంది.ఎక్కడ పగబడుతుందోనని వెంటనేవూళ్ళోకెళ్ళి ఆచార్యులుగారి దగ్గర ఇంత మంత్రించిన ఇనుక తెచ్చుకొని బొడో ఒక మూట కట్టుకొని కాని ఇంటిచుట్టూ చల్లాడట ఆరాత్రి దొడ్లో గొడ్లపాకలో మేత వెద్దామని వెళ్ళి గాటిలో చెయ్యి పెట్టినవాడు పెట్టినట్టే పెద్ద కేకవేసాడట ఇంట్లోవాళ్ళు లాంతరు తీసుకొని గొడ సావిట్లోకి వచ్చేటప్పటికి పెద్దయ్య పడిపోయి మరగలు కక్కుతున్నాడు. గాటివైపు చెయ్యి చూపెట్టాడుట గాటిలో త్రాచుపాము చచ్చి పడివుంది పెద్దయ్యకూడ కాసేపటికి ప్రాణం వదిలాడట అట్లాంటిది త్రాచుపామువగ.

"అసిరీ" ఏమిటి చప్పుడైంది? లాంతరు పెద్దది చేసావు అన్నాడుదొర వెనక్కు తిరిగి.

"ఏంలేదు దొరా చప్పుడైతే పామేమోనని చూస్తునా" "తొక్కలేదుగదా! అయితేపరవాలేదు నిన్నేంచెయ్యలేదు"

"చీకట్లో చూసినడవండి దొరా! పురుగుపుట్రా వుంటాయి."

"ఆరోజు ఎచ్చేబాకా మనకేం ఫరవాలేదురా! పద.

దారి మాగాడిగట్ల మీదనుంచి మెట్టచేలో దొంకలోకి మారింది. నడకకూడా ఇందాకటికంటే కొంచెం జోరుగానే సాగుతోంది. దూరంగా తూర్పువైపున చిన్న మంట కనిపిస్తోంది అది ప్రక్కవూరు స్మశానం తనకిప్పుడు జ్ఞాపకం వచ్చింది ఆ తగులబడే శవం బుచ్చి నాయుడుగారి కొడుకుది, సరిగాచదువు కోవటం లేదనే నాయుడుగారు అడిగాడని, సిన్నపొద్దున రైలుకిందపడి చచ్చాడట ఇట్టాంటి వెధవలు అసలు పుట్టకపోతే ఏంటి. ఎవరికాకా ఎదుకు తన తమ్ముడి కొడుకు కాకులు, నాల్గు రోజులనాడు సినిమాకు డబ్బులివ్వలేదని ఇంట్లోంచి పారిపోలేదూ-ఇటా వుండి వరస ఈ కాలం కుర్రోళ్ళకి ఛీ వెధవ నాయాళ్లు-నోట్లో చుట్ట పుమ్మేశాడు అసిరి దొంక మలుపు తిరుగుతోంది. ఆ మలుపులో నేవుంది వెదురు తోపు ఆ వెదురు తోపుగుండా సాధారణంగా పగలే ఎవరూ ఒంటరిగా వెళ్ళరు. రాత్రిళ్లుఅసలు వెళ్ళరుఆతోపులోనే ఒక ఆడ దెయ్యంవుందంటారువూళ్ళోవాళ్ళు తనకి మాత్రం మరి ఎప్పుడూ కనిపించలేదు తనకినిజంగా నమ్మకంలేదు కూడా ఆ దెయ్యంని చూపామన్న వాళ్ళ నందరిని అడిగాడు అసిరి. ఎవర్నడిగినా ఫలానావాడు చూసాడంట అనటమేగాని అసలు చూసానని చెప్పినవోడు ఒక్కడుకూడా కనపడలేదు తనకి.

"నిజంగా దెయ్యాలు వున్నయ్యా!" ఈ సంగతే తన దొరని అడిగాడు

దొరికి ఈ ప్రశ్న కొంచెం కష్టంగానే కనిపించింది సమాధానం ఇవ్వటానికి "వున్నాయ్ కాని మనం భయపడనంత వరకు మనల్ని ఏం చెయ్యవు"అన్నాడు దొర.

అసిరికి ఇప్పుడు నమ్మకం కుదిరింది. దెయ్యాలలోకూడా. ఏ సంగతైనా దొరచేబితేగానినమ్మడు. తనదొర బాగా చదువుకున్నాడు. ఇద్దరూ నడుస్తున్నారు. చారికూడా ఇందాకటికంటే బాగానేవుంది. లాంతరుకూడా కాస్త జబ్బునుంచి తేరుకుంది. లాంతరు పెద్దది చేసాడు. దొర మంచివోడే కాని కాస్త కోపం మాత్రం ఎక్కువ.కోపం వొచ్చిందంటే మాత్రం ఎవ్వరికీ దగ్గిర కెళ్ళటానికూడా ధైర్యం చాలేదాయిరు దొర కోపం చిచ్చుబుడ్డి లాంటిది ఒక్కసారి బుస్సుమని - వెంటనే చల్లారిపోయేది. తన దొర ఒకళ్ళని అనడు ఒకళ్లు అంటే పడడు. ఎవరికీ భయపడే రకంకూడా కాదు. పెద్ద పెద్ద గవర్నమెంటోళ్ళు వూళ్ళోకి వచ్చినాకూడా దొరగారింటికి రావలసిందేగాని. తన దొర మాత్రం ఎన్నడూ వెళ్ళేవాడు కాదు. తనకి ఎంతోసాయం చేశాడు దొర. పేరుకి తమ అక్కడ పాలేరుగాని. సొంతమనిషిలాగా చూసేవాడు.

"అసిరీ పరగ్గా మూడేళ్ళనాడు ఈ అమావాస్యకేగదూ నీ తమ్ముడు పోయింది" అన్నాడు దొర.

ఈ మాటలు తన చెవులకి సూటిగా తగిలాయి. తన ఆలోచనంతా తెగిపోయింది. గుండె కలబడి పోతోంది. నోట్లోంచి సమాధానం రావటాన్కి కాస్త టైము పట్టింది కూడా.

"అవునుదొరా" అన్నాడు ఆ మాట అంటుంటే గొంతుక జీరపోయింది.

హు! తన తమ్ముడు బంగారంలాంటి వాడు మాంచి వయసులో వుండేవాడు ఏడు అంటే వది మందినికూడా తన్నే సాహసం వుండేదివాడికి అట్లాంటివాడిని మూడేళ్ళనాడు పొరుగూరు పాళ్లు మోసంచేసి చంపేసారు. ఆ సంగతి తనకి తెలిసింది. దొర పూళ్ళోలేదు. తనకి ఉద్రేకం ఆగటంలేదు: కర్ర తీసుకొని ఇంక నలుగుర్ని వెంబడేసుకొని బయలు దేరాడు వాళ్ళని చంపటాన్కి. కట్టలు తెగిన ప్రవాహం పల్లే తెగబడిపోతున్నారు. తను మిగిలిన హాళ్ళు. దోవలో దొర ఎదురు పడ్డాడు. అప్పుడే వూరునించివస్తూ, ఆ యన్ని చూసేయావలోలేదు తను అసిరీ! ఏమిటిరా ఈ హడావిడి!"అన్నాడు తన వూపు ఆగకుండా పోతూనేవుంది. మళ్ళీ కేక వేశాడు. దొర ఏం లాభం లేక పోయింది. అప్పటికి దొర గ్రహించి వుంటాడు. జరగబోయేది. "అసిరీ" అన్నాడు గట్టిగా ఆ పిలుపు కంచు మోగినట్టు మోగింది. అది పిలుపులాగా వినిపించలేదు తనకి. ఆగుతావా! మెడ తెగవెయ్యనా? అన్నంత వుద్రేకంవుంటే, దాంతో తనకి అడుగుముందకి సాగలేదు. ఆగిపోయాడు. దొర జరిగిందంతా తెలుసుకున్నాడు "అసిరీ" దొర కళ్ళవెంబటే నీళ్ళు తిరగటం చూసాడుతను. "ఇదికాదు పద్ధతి నీ తమ్ముణ్ణి చంపినవాళ్ళ సంగతి నేను చూస్తా పద ఇంటికి" తను తిరిగి వచ్చేసాడు దొర వాళ్ళమీద కేసు నడిపించాడు. అందరినీ జైలుకి పంపాడు, తరువాత తెలిసింది. తనకి. ఆరోజు తనని దొర ఆపకపోయివుంటే వాళ్ళ చేతుల్లో తమకూడా తమ్ముడి దగ్గరికి చేరుకోనేవానని వాళ్ళు నందమంది బరిశెలు పుచ్చుకొని తమని చంపటాన్కి తయారుగా వున్నారట. ఈ సంగతి తెలిసిన తరువాత తను వెళ్ళి దొర కాళ్ళమీద పడి "దొరా- ఆవాడు నువ్వు అడ్డుకోపోతే నేను ఏమై పోయేవాడ్ని" అని ఏడ్చాడు. దొర తనని సొంత కొడుకులాగ బుజ్జగించాడు "అసిరీ! ఎందుకు ఏడుస్తావు నీకింకా భూమ్మీద నూకలున్నాయి. హాయిగా పోయి పని చూసుకో" అన్నాడు తను దగ్గర పడుతోంది. ఇంకొంచెం దూరం నడుస్తే చింతల దిబ్బ వస్తుంది. దాని వెనకవున్నదే దొర గారిచేను. అడుగులు జోరుగా పడుతున్నాయి. చింతల దిబ్బమీద ఒకప్పుడు పెద్ద చింత చెట్టు వుండేదట, ఆ రోజుల్లో ఈ చుట్టు పక్కలవున్నచేలుఅన్నీ వీడుగావుమోవడేవి వీటిలో దొరికే దోసకాయలు వెదురు బియ్యం పుట్టలేవె తెచ్చి ఈ దిబ్బమీద పెట్టుకొని గొడ్లు కాసే కుర్రాళ్ళు తింటూండేవారట ఇవన్నీ తన చిన్నవాటి సంతులు ఇప్పుడు ఆ చింతచెట్టులేదు. చుట్టూవున్న వీడు మాగాణి అయింది, ఆ దిబ్బ మాత్రం ఇప్పటికీవుంది.

ఇద్దరూ "దిబ్బ" మీదకి వచ్చేసారు. ముందర నడుస్తున్న దొర ఆగాడు. "అసిరీ" నువ్వు చేలోకి పద నేను ఇప్పుడే వస్తా కుప్పదగ్గర జాగర్త" అంటూ దొర గబగబా చీకటిలోకి నడిచివెళ్ళిపోతున్నాడు దొరా!దొరా! అటు ఎక్కడికి చిక్కట్లో పురుగు పుట్రా వుంటాయ్ ఆగండ నేనుకూడా వస్తా అంటూ తను ముందరకు అడుగు వేస్తాడు-

"వంటి మామా! కలవరిస్తున్నావు" అంటోంది సీతాలు తన బుజంతడుతూ. తను మంచంమీద వున్నాడు "ఇప్పాల్ దొర కనిపించాడే" అన్నాడు తను "మారాజు చచ్చి ఎక్కడ వున్నాడో" ఆయన ధర్మమా అని ఇన్ని గంజి నీళ్ళన్నా తాగుతున్నాం. లేచాల పొద్దెక్కింది పాలు వెళ్ళవూరు అంటోంది సీతాలు నీళ్లు చేదుతూ.

కొత్త డాక్యుమెంటరీ చిత్రాల విడుదల

బొంబాయి, జనవరి 5

"చీకటి గదిలో వెలుగు"అనే పేరిట ఫిల్మ్ డివిజను వారు తీసిన ఒక డాక్యుమెంటరీ చిత్రం జనవరి 4న విడుదల అయినది. స్వాతంత్ర్యం వల్కాక కైళ్ళలో జరిగిన సంస్కరణలను ఒక ఖైదీ చరిత్రద్వారా ఫిల్ముల్లో ప్రదర్శించడం జరిగింది

పోడుపు చేయుటం దేశ సేవ చేయడమే

"పోడుపు చేయడం సేవ చేయడమే అన్న పేరుతో తయారుచేసిన ఒక ప్రాన్వ చిత్రంలో, నీటిని విద్యుత్‌ను మొదలైన వాటిని ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో పొదుపుగా వాడుకోవలసిన అవసరాన్ని వివరించడం జరిగ